COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం / ప్రసారార్థం **తేదీ : 08.10.2015**

**రాజధాని ప్రజలకిచ్చిన హామీల అమలుకు జరుగుతున్న పాదయాత్ర భగ్నం – అరెస్టులకు ఖండన**

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, వ్యవసాయ కార్మికులు, ఆప్రాంత ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని సిపిఐ(ఎం) రాజధాని కమిటి అక్టోబరు 6నుండి పాదయాత్రలు ప్రారంభించింది. అక్టోబరు 11 వరకు కొనసాగాల్సిన పాదయాత్రను ఈ రోజు ఉదయం పోలీసులు భగ్నం చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్. బాబూరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులను అరెస్టు చేసి కేసులు పెట్టారు. ప్రభుత్వ చర్యను సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. కేసులు బేషరతుగా ఉపసంహరించుకోవాలని, రాజధాని శంకుస్థాపనలోగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

రాజధాని నిర్మాణానికి భూములు సేకరించిన కారణంగా పనులు కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అర్హుల సంఖ్యను క్రమంగా కుదించివేసింది. అది కూడా ఒక నెల ఇచ్చి ఆపారు. పూలింగ్‌కు భూములిచ్చిన రైతులకు ప్యాకేజి ప్రకారం భూమి ఇవ్వలేదు. అసైన్డ్ సాగుదారులు, కౌలు రైతులకు చెక్కులందలేదు. లంక భూముల సాగుదార్లకు ప్యాకేజీ ప్రకటించలేదు. డ్వాక్రా అప్పులు భారంగా మారాయి. ఈ సమస్యలు పరిష్కారం కాకుండా శంకుస్థాపన జరిగితే హామీలు ఏమవుతాయోనని ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ఈ సమస్యలపై సిపిఐ(ఎం) తలపెట్టిన పాదయాత్రకు ప్రజలనుండి మంచి స్పందన వచ్చింది. దాంతో బెంబేలెత్తిన ప్రభుత్వం పాదయాత్రను 3వరోజు భగ్నం చేసింది. నిరంకుశంగా ప్రజల నోళ్ళు నొక్కే ప్రభుత్వ చర్యను అందరూ నిరశించాలని సిపిఐ(ఎం) విజ్ఞప్తి చేస్తున్నది.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి